# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి

## ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లకు యుటియఫ్ విజ్ఞప్తి

**శాసనమండలిలో 3 టీచర్స్, 3 గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గాలకు 2013 ఫిబ్రవరి/ మార్చిలో ఎన్నికలు జరుగుతాయి.**

| | | |
|---|---|---|
| టీచర్స్ నియోజక వర్గాలు | : | 1. వరంగల్, ఖమ్మం, నల్లగొండ |
| | | 2. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం |
| | | 3. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ |
| గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గాలు | : | 1. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి |
| | | 2. కృష్ణా, గుంటూరు |
| | | 3. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ |

ఈ నియోజక వర్గాల్లో ఓటర్ల నమోదు ది:01.10.2012 నుండి జరుగుతున్నది. అర్హతగల ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) విజ్ఞప్తి చేస్తున్నది. దరఖాస్తు ఫారాలు యుటియఫ్ కార్యాలయాలు, బాధ్యుల వద్ద లభిస్తాయి. క్రింద పేర్కొన్న సూచనలు పాటిస్తూ దరఖాస్తు ఫారాలు పూర్తిచేసి ఎంఇఓ / ఎండిఓ / తహసీల్దారు / ఆర్‌డిఓ / ఇఆర్‌ఓకు సమర్పించాలి. ఓటర్ల నమోదు ప్రక్రియ తొలివిడత 01.10.2012 నుండి 06.11.2012 వరకు, ఉపాధ్యాయులకు మాత్రమే మలివిడత నమోదు ప్రక్రియ 15.12.2012 నుండి 31.12.2012 వరకు కొనసాగుతుంది.

ఉపాధ్యాయ నియోజక వర్గం ఓటర్ల నమోదుకు సూచనలు :

- భారతీయులై వుండి 01.11.2006 నుండి 01.11.2012 మధ్య కాలంలో కనీసం 3 సం॥లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సెకండరీ లేదా అంతకుపై స్థాయి విద్యా సంస్థలలో బోధనా వృత్తిలో వున్న వారందరూ ఓటర్లుగా అర్హులు (విద్యార్హత, క్యాడర్‌తో నిమిత్తం లేదు)
- అర్హులైన ఉపాధ్యాయులు ఫారం నం.19లో దరఖాస్తు చేసుకోవాలి.
- సర్వీసులో వుంటే ప్రస్తుతం పనిచేస్తున్న విద్యాసంస్థ ప్రధానాధికారి నుండి, సర్వీసులో లేని వారు (రిటైరైన వారు, రిజైన్ చేసిన వారు) చివరగా పనిచేసిన విద్యాసంస్థ ప్రధానాధికారి (హెచ్‌ఎం/ఎంఇఓ/ప్రిన్సిపల్) నుండి సర్వీసు ధృవీకరణ పత్రాన్ని తీసుకొని ఫారం నం.19తో జతపరచాలి.
- ఏఏ విద్యా సంస్థలలోని ఉపాధ్యాయులు ఓటరు నమోదుకు అర్హుల్లో జిఓ ఎంఎస్ నం.537 జిఏడి, తేది. 28.09.2006 మరియు జిఓ ఎంఎస్ నం. 644 జిఏడి, తేది.09.11.2006లో స్పష్టం చేశారు.
- ఉపాధ్యాయుని సాధారణ నివాసం ఏ నియోజకవర్గం పరిధిలో వుంటే ఆ నియోజకవర్గంలోనే ఓటరుగా నమోదు కావలసి వుంటుంది.
- ఓటరు నమోదు కొరకు దరఖాస్తులను సంబంధిత ఆర్‌డిఓ/ఎంఆర్‌ఓ/ఎండిఓ/ఎంఇఓ కార్యాలయాలకు స్వయంగా గాని, తపాలా ద్వారాగాని పంపుకోవచ్చు. విద్యా సంస్థల ప్రధానాధికారి తన సంస్థలోని ఉపాధ్యాయులందరి దరఖాస్తులు సేకరించి కవరింగ్ లెటర్ పెట్టి పై అధికారులకు పంపవచ్చు.
- రశీదును భద్ర పరుచుకోవాలి.

గ్రాడ్యుయేట్ నియోజక వర్గం ఓటర్ల నమోదుకు సూచనలు :

- భారతీయులై వుండి 01.11.2009 నవంబర్ 1 నాటికి భారత దేశంలోని ఏదేని విశ్వ విద్యాలయం నుండి గ్రాడ్యుయేట్, తత్సమాన అర్హత కల్గివున్న వారు ఓటరుగా అర్హులు. (డిగ్రీకి సమానమైన అర్హతల వివరాలు ప్రభుత్వ ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం. 536 జిఏడి, తేది. 28.09.2006లో వున్నవి)
- ఫారం నం.18లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తుదారుని ప్రస్తుత సాధారణ నివాసం ఎక్కడ వుంటే ఆ నియోజకవర్గంలోనే ఓటరుగా నమోదు కావాలి.
- డ్రాఫ్ట్ లిస్ట్‌లో పేరు నమోదై ఉండి వుంటే మరల దరఖాస్తు చేయాల్సిన పనిలేదు.
- ప్రభుత్వోద్యోగులైతే తమ కార్యాలయాధిపతి (గెజిటెడ్ అయితేనే) నుండి విద్యార్హత వివరాల ధృవీకరణను నిర్ణీత నమూనా (మూడవ షెడ్యూల్)లో పొంది ఫారం నం.18తో జతపరచాలి. లేని యెడల ఉద్యోగులైనా, నిరుద్యోగులైనా డిగ్రీ (పట్టా / ప్రొవిజన్ / కన్సాలిడేటెడ్ / మార్క్స్ మెమో) సెల్ఫ్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీని ఫారం నం.18తో జతపరచాలి.
- దరఖాస్తులను నేరుగా గాని, పోస్ట్ ద్వారా గాని సంబంధిత ఆర్‌డిఓ / ఎంఆర్‌ఓ / ఎండిఓ / ఎంఇఓలకు పంపుకోవచ్చు. దరఖాస్తు సమర్పించే సందర్భంలో (కార్యాలయాధిపతి ధృవపత్రం (3వ షెడ్యూల్) లేని వారు) డిగ్రీ ఒరిజినల్ చూపించాలి.
- డిగ్రీ సర్టిఫికెట్ అటెస్టెడ్ కాపీతో పోస్టు ద్వారా దరఖాస్తు చేసిన వారు ఆర్‌డిఓ కార్యాలయం నుండి తెలిపిన తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్‌తో సంబంధిత అధికారి ఎదుట పరిశీలన కొరకు హాజరుకావలసి వుంటుంది.
- రశీదును భద్ర పరచుకోవాలి.
- అర్హత గల్గిన వారు ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలు రెండింటిలోను ఓటరుగా నమోదు చేసుకోవచ్చు.

**యుటిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ అభ్యర్థులను గెలిపించండి**

అభినందనలతో...

హైదరాబాద్
తేది. 01.10.2012

**ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**
**రాష్ట్ర కమిటీ**